క్లుప్తంగా

ఎంప్లాయిస్, పెన్షనర్ల విభాగ అధ్యక్షుడిగా ప్రభాకరరావు



ఏలూరు టౌన్ : వైఎస్సార్ సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ రాష్ట్ర అనుబంధ విభాగాల కమిటీల్లో పలువురికి పదవులు కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ ఎంప్లాయిస్, పెన్షనర్ల విభాగ అధ్యక్షుడిగా బత్తుల ప్రభాకరరావు నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది.

ఫారెస్ట్ చెక్ పోస్టు వద్ద కనీస వసతులు కరువు



కలకుర్రు ఫారెస్ట్ చెక్‌పోస్టు

దెందులూరు: ఏలూరు రూరల్ మండలం కలకుర్రు ఫారెస్ట్ చెక్ పోస్టు వద్ద కనీస వసతులు కరువయ్యాయి. ఇక్కడ తాగునీరు, పోస్ట్ విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. రాత్రివేళ చెక్ పోస్ట్ మీదుగా వెళ్లే వాహనాల నెంబర్ల నమోదుకు ఇబ్బంది పడుతున్నారు. దాహార్తితో అజిల్లా ఉన్నతాధికారులు చెక్‌పోస్టును పరిశీలించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సిబ్బంది, గ్రామస్తులు కోరుతున్నారు. దీనిపై వివరణ కోరగా స్పందించేందుకు డీఎఫ్ఓ నిరాకరించారు.

జాలిపూడి అమ్మవార్ల జాతరకు సర్వం సిద్ధం



దెందులూరు: ఏలూరు రూరల్ మండలం జాలిపూడి గంగానమ్మ, పోతురాజు బాబు, ఆది మహాలక్ష్మి, వినుకొండ అంకమ్మవార్ల జాతర మహోత్సవాలకు సర్వం సిద్ధం చేశామని జాలపూడి గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ దాసరి నాగమల్లేశ్వరి తెలిపారు. శుక్రవారం అమ్మవారి ఆలయం వద్ద ఆమె మాట్లాడుతూ ఈనెల 16న ఉదయం 11.12 గంటలకు అమ్మవార్ల జాతరను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రారంభిస్తారని తెలిపారు. అమ్మవారికి ముడుపు కట్టి రాత్రి 10.08 గంటలకు మేళ తాళాలతో గ్రామ పొలిమేరలు ఆనకట్టుట ఉంటుందన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త దీపక్ నెక్స్‌జెన్ కంపెనీ అధినేత అడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జాతరలో భక్తులందరూ పాల్గొని అమ్మవారి దీవెనలు పొందాలని కోరారు.

జీటీఎస్ స్టేషన్ల పనులకు గ్రహణం

- వైఎస్సార్ సీపీ హయాంలో రూ.3.30 కోట్లు కేటాయింపు
- పనులు నిలుపుదలతో రూ.1.64 కోట్లు వృథా



పంపుల చెరువు గట్టు వద్ద నిలిపేసిన జీటీఎస్ నిర్మాణ పనులు



పిల్లర్ల ఏర్పాటు, ఫ్లోరింగ్ పూర్తయిన దృశ్యం

ఏలూరు (టూటౌన్): ఏలూరు నగరాన్ని గ్రీన్ అండ్ క్లీన్‌గా మార్చే ఉద్దేశంతో వైఎస్సార్ సీపీ హయాంలో మూడు జీటీఎస్ (గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్లు)ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఏలూరు కార్పొరేషన్ పరిధిలో రూ.3 కోట్లు 15వ ఆర్థిక సంఘం నిధులు కేటాయించారు. ఈ నిధుల్లో దాదాపు రూ.1.58 కోట్లు ఖర్చు చేసి పిల్లర్లు, ఫ్లోరింగ్ కాంక్రీట్ పనులు పూర్తి చేశారు. ఈ లోగా రాష్ట్రంలో ఎన్నికలు రావడం కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టడంతో జీటీఎస్ పనులకు గ్రహణం పట్టింది. జీటీఎస్‌కు కేటాయించిన మిగులు నిధులతో కార్పొరేషన్ పరిధిలో రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు చేసి, కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో ఆమోద ముద్ర వేసి, ప్రభుత్వానికి పంపారు. ఐతే, ఇప్పటికే ఖర్చు చేసిన నిధులు వృథా కావాల్సిందేనా అనే ప్రశ్న తలెత్తుతోంది. అవసరమైతే మరిన్ని నిధులు తీసుకొచ్చి నిలిచిన పనులను పూర్తి చేయాలని పలువురు కోరుతున్నారు.

ఇతర పనులకు రంగం సిద్ధం

ఏలూరు కార్పొరేషన్ పరిధిలో నాలుగు పనుల నిమిత్తం 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.3.30 కోట్లు కేటాయించారు. వీటిలో పంపుల చెరువు సమీపంలో రూ.111.30 లక్షలు, కై కలూరు రోడ్డులోని వెంకన్న చెరువు వద్ద రూ.94.35 లక్షలు, 50వ డివిజన్ తంగెళ్లమూడి ప్రాంతంలో రూ.94.35 లక్షలతో మూడు జీటీఎస్ స్టేషన్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. వీటితో పాటు స్థానిక 10వ డివిజన్ వెంకన్న చెరువు సమీపంలోని శ్మశాన వాటిక అభివృద్ధికి రూ.30 లక్షలు కేటాయించారు. పంపుల చెరువు వద్ద జీటీఎస్‌కు రూ.54.79 లక్షలు, వెంకన్న చెరువు వద్ద జీటీఎస్ స్టేషన్‌కు రూ.40.57 లక్షలు, తంగెళ్లమూడి వద్ద జీటీఎస్‌కు రూ.62.29 లక్షలు, వెంకన్న చెరువు సమీపంలోని శ్మశాన వాటిక అభివృద్ధికి రూ.6.03 లక్షల నిధులు ఖర్చు పెట్టారు. ఈ పనులన్నింటినీ అసంపూర్తిగా వదిలేసి మిగిలిన నిధులతో ఇతర పనులు చేసేందుకు తాజాగా పాలకులు రంగం సిద్ధం చేశారు. ఈమేరకు ప్రభుత్వానికి సవరించిన ప్రతిపాదనలు పంపారు. అనుమతి రాగానే కొత్త పనులు ప్రారంభించనున్నారు.

అధికారుల కొత్త వాదన

జీటీఎస్ స్టేషన్లు అసంతృప్తిగా వదిలేయడం పట్ల నగరపాలక సంస్థ అధికారులు కొత్త వాదనను తెరపైకి తీసుకొచ్చారు. డంపింగ్ యార్డుకు 10 కిలో మీటర్లలోపు జీటీఎస్ స్టేషన్లు అవసరం లేదని ప్రభుత్వం స్పష్టం చేసిందని చెబుతున్నారు. ఈ విషయం 2020–21 ఆర్థిక సంవత్సరంలో జీటీఎస్ స్టేషన్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినప్పుడు అధికారులకు తెలియదా అంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రజాధనం వృథా తగదు



చిరుద్యోగులు, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల వేతనాలు చెల్లింపులు, సమస్యల పరిష్కారానికి మీనమేషాలు లెక్కించే నగరపాలక సంస్థ అధికారులు, పాలకులు కోట్లాది రూపాయలు ప్రజాధనం వృథాగా ఖర్చు చేయడం ఎంతవరకు సమంజసం. అసంపూర్తిగా మధ్యలో నిలిపివేసిన నిర్మాణాలను తక్షణం పూర్తి చేసి వినియోగంలోకి తేవాలి.

– బండి వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ నాయకుడు, ఏలూరు

నిర్లక్ష్యానికి పరాకాష్ట



రూ.3.30 కోట్లతో చేపట్టిన పనులు మధ్యలోనే నిలిపివేయడం అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట. నాడు ఒప్పైంది నేడు తప్పెలా అవుతుంది. అప్పుడున్న అధికారులకు నేటి అధికారులు చెబుతున్న విషయం గమనంలో లేకుండానే ఇదంతా చేసారా అనే ప్రశ్న తలెత్తుతోంది. చేపట్టిన నిర్మాణాలు పూర్తయ్యాకే, మిగిలిన నిధులు ఇతర అవసరాలకు వినియోగించాలి.

– బి.సోమయ్య, సీఐటీయూ నాయకుడు, ఏలూరు

నిధులు మురిగిపోకుండా చర్యలు



నిబంధనల మేరకు డంపింగ్ యార్డు 10 కిలో మీటర్ల దూరంలోపు ఉంటే జీటీఎస్ స్టేషన్లు అవసరం లేదు. నగరంలో మూడుచోట్ల జీటీఎస్‌ల నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్లు పరారీలో ఉండటం, వారికి నోటీసులిచ్చినా స్పందించకపోవడం వల్ల పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. నిధులు మురిగిపోకుండా కొత్త ప్రతిపాదనలు ప్రభుత్వ ఆమోదానికి పంపాం.

– ఎ.భాను ప్రతాప్, కమిషనర్, ఏలూరు నగరపాలక సంస్థ

రేపు ఉచిత మెగా వైద్య శిబిరం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఆశ్రం వైద్య కళాశాల సౌజన్యంతో స్థానిక రామకోటి ప్రాంగణంలో ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు నగరానికి చెందిన సామాజిక కార్యకర్త మానేపల్లి రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. క్యాన్సర్ సంబంధిత వైద్య పరీక్షలు, జనరల్ మెడిసిన్, గుండె, ఎముకలు, కంటి, మెదడు, వెన్నెముక, ఊపిరితిత్తులు, చర్మవ్యాధులు, చెవి, ముక్కు గొంతు, స్త్రీ, చిన్న పిల్లల వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారని, బీపీ, షుగర్, ఈసీజీ, ఎక్స్‌రే, రక్త పరీక్షలు, అల్ట్రా సౌండ్ స్కానింగ్, క్యాన్సర్ స్క్రీనింగ్, మేమోగ్రామ్ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారని వివరించారు. అవసరమైన వారికి మందులు ఉచితంగా అందజేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

భారీ అన్నసమారాధన



భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేస్తున్న మహిళలు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక బీడీ కాలనీ చెరువుగట్టుపై ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సీతారామ కల్యాణ మహోత్సవంలో భాగంగా శుక్రవారం భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ఈ చెరువు గట్టుపై నూతన ఆలయం వద్ద బాల బాలికలతో మహిళలు కలిసి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

మాజీ హోం మంత్రి వనితకు సత్కారం



వనితను పూలబొకేతో సత్కరిస్తున్న నాయకులు

ద్వారకాతిరుమల: మాజీ హోం మంత్రి, వైఎస్సార్ సీపీ గోపాలపురం నియోజకవర్గ ఇన్‌చార్జి తానేటి వనితను తాడేపల్లిగూడెంలోని ఆమె నివాసం వద్ద, మండలంలోని జి.కొత్తపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల ఆమె పార్టీ క్రమశిక్షణా కమిటీ సభ్యురాలిగా నియమితులైన విషయం తెలిసిందే. దీన్ని పురస్కరించుకుని జి.కొత్తపల్లి ఎంపీటీసీ బిరుదుగడ్డ బజారియ్య, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దాసరి ఏసురత్నం, తదితరులు వనితను కలిసి, ఆమెకు దుశ్శాలువా కప్పి, పూలబొకేను అందించి ఘనంగా సత్కరించారు. పున్నపు కృష్ణ, కాజు రవి, పొంగులేటి సంతోష్, దుద్ల పవన్, రెడ్డి చిన్ని, గంజి నాగార్జున, బోడ అశోక్ పాల్గొన్నారు.

సామాజిక తత్వవేత్త జ్యోతిరావు పూలే



ఏలూరు (టూటౌన్) : వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న నాయకులు

ఏలూరు (టూటౌన్): గొప్ప సంఘ సంస్కర్త, సామాజిక తత్వవేత్త మహాత్మా జ్యోతిరావు పూలే అని వైఎస్సార్ సీపీ ఏలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి మామిళ్లపల్లి జయప్రకాష్ (జేపీ) అన్నారు. వైఎస్సార్ సీపీ స్థానిక కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమంలో నగర బీసీ అధ్యక్షుడు కిలాడి దుర్గారావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథి జేపీ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూలే ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు గుడిదేశి శ్రీనివాస్, నేరుసు చిరంజీవి, షమీం, స్టాలిన్, జాన్ గురునాథ్, జనార్ధన్, మస్తాన్ రావు, తులసి, కిలారపు బుజ్జి, బాచీ, గాజుల బాజీ, విజయ నిర్మల, తంగిళ్ల రాము, ఇనపనూరు జగదీష్, జేవీయర్ మాస్టర్, గంట సాయి ప్రదీప్, సుజన్, పరమేశ్వర రావు, నాగేశ్వరరావు, కైజర్, ఉమామహేశ్వరరావు, కోవ్వాడ దుర్గారావు, పిట్ట ధనంజయ, బాలాజీ, బత్తుల ప్రభాకర్‌రావు, మట్ట రాజు, అటాడ రామకృష్ణ, సత్యదేవ్ తదితరులు పాల్గొన్నారు.

- బీసీ జేఏసీ ఆంధ్రప్రదేశ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఏలూరు జిల్లా, బీసీ ఓబీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ సంయుక్తంగా స్థానిక జిల్లా పరిషత్ సెంటర్, జూట్ మిల్ వద్ద ఉన్న పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమానత్వంతో జీవించాలని, ఆధిపత్య విలువలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ తన జీవితాన్ని ధారబోసిన గొప్ప సామాజిక తత్వవేత్త పూలే అని బీసీ జేఏసీ నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు లంక వెంకటేశ్వర్లు, లక్కోజు రాజగోపాలాచారి, ఉక్కుసూరి గోపాలకృష్ణ, ఎస్ఆర్ విఠల్ కుమార్, పామర్తి యేసు రాజు, తిల్లాలి శెట్టి సంధ్య, మెతిక రాఘవమ్మ, త్రినాథ్, కిలారు బుజ్జి, రామసూరి, నక్కా వరప్రసాద్, తెంటు సూర్యనారాయణ, చిదరబోయిన శ్రీనివాస్, బాయి వెంకట్రావు, యువజన నాయకుడు జరజాపు రాఘవ, ఈదలాడ నాని తదితరులు పాల్గొన్నారు.



దెందులూరు : జ్యోతిరావు పూలేకు నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ శ్రీలత



ఏలూరు (టూటౌన్) : జెడ్పీ సెంటర్‌లో పూలే దంపతుల విగ్రహాల వద్ద నివాళులర్పిస్తున్న బీసీ జేఏసీ నాయకులు

- లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మెండెం సంతోష్ కుమార్ అధ్యక్షతన పూలే జయంతి సభ నిర్వహించారు. పూలే సేవలను పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, రిటైర్డ్ ఐఏఎస్ జీఎస్ఆర్‌కే విజయకుమార్ కొనియాడారు. మేడం విజయశ్రీ, బాబురావు, నూకపై కార్తీక్, బి.శ్యామ్ వాణీ స్వరూప, కొండబాబు సత్యనారాయణ, బాబీ తదితరులు పాల్గొన్నారు.
- ఆర్ఆర్‌పేటలోని బీసీ సబ్‌ప్లాన్ ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల సాధన పోరాట వేదిక ఆధ్వర్యంలో సుందరయ్య గ్రంథాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి బీసీ జేఏసీ నాయకులు ఉక్కుసూరి. గోపాలకృష్ణ పూలే చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లర్పించారు. పోరాట వేదిక కన్వీనర్ పిచ్చుక ఆదిశేషు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సామాజిక విప్లవకారుడు అని కొనియాడారు. కంది విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.
- జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న పూలే విగ్రహానికి బీజేపీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నాయకులు నడపన దాన భాస్కరరావు, గాది రాంబాబు, అజ్జాడ అప్పారావు, దొడ్డిగర్ల శేషశయన తదితరులు పాలొల్గన్నారు.
- ఎస్సీ ఎస్టీ బహుజన రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ అధ్యక్షుడు ఎం అశోక్ కుమార్ అధ్యక్షతన జ్యోతిబా పూలే జయంతి కార్యక్రమం నిర్వహించారు. పూలే చిత్రపటానికి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ మేతర అజయ్ బాబు పూలమాలవేసి నివాళులర్పించారు. మెల్లిపాక వెంకన్న, బాలరాజు, నేదురు శ్రీను, చల్లా జాకబ్,తదితరులు పాల్గొన్నారు.



ఏలూరు (టూటౌన్) : సుందరయ్య గ్రంథాలయంలో నివాళులర్పిస్తున్న బీసీ నాయకులు

- ఆర్ఆర్‌పేటలోని దళిత సేన రాష్ట్ర కార్యాలయంలో దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షులు బీసీ సెల్ నాయకులు తూరాక రాంబాబు జ్యోతిరావు పూలే చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

పూలే చిరస్మరణీయుడు

దెందులూరు: మహాత్మా జ్యోతిరావుపూలే చిరస్మరణీయుడని, చరిత్ర ఉన్నంతకాలం ఆయన జీవన విధానం దూరదృష్టి సేవాగుణం కొనియాడబడుతుందని ఏలూరు ఎంపీడీఓ శ్రీలత అన్నారు. ఏలూరు ఎంపీడీఓ కార్యాలయంలో పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వివిధ కార్యాలయాల్లో..

ఏలూరు (ఆర్ఆర్‌పేట) : నగరంలోని వివిధ కార్యాలయాల్లో జ్యోతిబా పూలే జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఎస్ఈ పి.సాల్మన్ రాజు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు కేఎం అంబేద్కర్, పి.శ్రీనివాస్, ఏఓ ఫైనాన్స్ టి.శ్రీదేవి, మాట్లాడారు. కార్యక్రమానికి తురగా రామకృష్ణ అధ్యక్షత వహించారు.

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	20	అరటి కాయ (1)	06–08
వంకాయలు (గులాబీ)	22	చిక్కుడు కాయలు	60
వంకాయలు (కాంతులు)	26	బీన్లచిక్కుడు	70
వంకాయలు (తెలుపు)	24	చామదుంపలు	54
బెండకాయలు	28	ములక్కాడలు	08, 10
పచ్చిమిర్చి	32	కంద	76
కాకర కాయలు	30–34	బీట్‌రూట్	30
బీరకాయలు	34	కీరా దోస	30
బీరకాయలు (పందిరి)	40	ఫ్రెంచ్‌బీన్స్	80
క్యాబేజీ	16	అల్లం	60
క్యారెట్	32	కొత్తిమీర (కట్ట)	20
దొండకాయలు	22	పాలకూర	10
బంగాళదుంపలు	30	తోటకూర	10
ఉల్లిపాయలు	26	చుక్కకూర	10
గోరుచిక్కుడు	36	గోంగూర	07–10
దోసకాయలు	24	పుదీనా	05
ఆనబకాయ (1)	20	క్యాప్సికమ్	60
పొట్లకాయ(1)	20–25	చిలకడదుంప	40

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ (ఇంద్ర)	21.00	29
ఏలూరు – జీడిమెట్ల (ఈసీఐఎల్) (ఇంద్ర)	21.30	36
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	28
ఏలూరు – బీహెచ్‌ఈఎల్ (స్టార్ లైనర్ నాన్‌ఏసీ స్లీపర్)	22.30	19
ఏలూరు – తిరుపతి (ఇంద్ర)	19.00	రద్దు

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు –బీహెచ్‌ఈఎల్	21.45	4820	23
ఏలూరు –బీహెచ్‌ఈఎల్	21.15	4822	19
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	05
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	16
ఏలూరు –జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	18
ఏలూరు – బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	32
ఏలూరు –ఈసీఐఎల్	22.30	4814	25
ఏలూరు – తిరుపతి	16.00	4830	34

రైతులకు మెరుగైన సేవలు అందించాలి



గ్రామసభలో మాట్లాడుతున్న ఆర్డీఓ రమణ

ద్వారకాతిరుమల: ధాన్యం కొనుగోలులో సిబ్బంది రైతులకు మెరుగైన సేవలు అందించాలని ఆర్డీఓ ఎంవీ రమణ అన్నారు. మండలంలోని గుణ్ణంపల్లి గ్రామంలో శుక్రవారం ధాన్యం కొనుగోలు పై గ్రామ సభను నిర్వహించారు. ఆర్డీఓ రమణ మాట్లాడుతూ వాతావరణం అనుకూలంగా ఉన్నప్పుడే రైతులు పంటను కోసి మెట్ట ప్రాంతాల్లో నిల్వ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ జేవీ సుబ్బారావు, ఏఓ ఎ.దుర్గారమేష్, గుణ్ణంపల్లి సొసైటీ కార్యదర్శి రాంబాబు, వీహెచ్ఏలు జయలక్ష్మి, నిహారిక, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం



సమావేశంలో మాట్లాడుతున్న పీఓ

బుట్టాయగూడెం: గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ పీఓ కె. రాములు నాయక్ అన్నారు. మండలంలోని కేఆర్‌పురం ఐటీడీఏ సమావేశ మందిరంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ, గురుకుల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్చార్జి డీడీ శ్రీవిద్య, డీవైఈఓ, ఏఎంఓ, ఎంఈఓలు, తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలకు అకాల కష్టం

భీమడోలు: గురువారం రాత్రి కురిసిన భారీ వర్షం రైతుల్లో గుబులు రేపింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండ తీవ్రతతో ఉక్కిరిబిక్కిరి చేసిన వాతావరణం రాత్రికి ఒక్కసారిగా చల్లబడి వర్షం కురిసింది. భీమడోలు నుంచి గుండుగొలను వరకు గల జాతీయ రహదారిపై ఎక్కడ చూసిన ఆరబోసిన ధాన్యమే కనిపిస్తుంది. అకాల వర్షానికి పాక్షికంగా ధాన్యం బస్తాలు తడిశాయి. రైస్ మిల్లులకు తరలించేందుకు సిద్ధంగా ఉన్న ధాన్యం తడిసిపోయింది. దీనితో శుక్రవారం రైతులు ఆ ధాన్యాన్ని రోడ్లపై ఆరబోసారు. బస్తాల్లో తడిసిన ధాన్యాన్ని వేరే గోనె సంచుల్లోకి ఎత్తారు. పొలాల్లోని ధాన్యం బస్తాలను ట్రాక్టర్లపై రహదారిపైకి తీసుకొచ్చి అక్కడ లారీల్లోకి కూలీలతో వేయిస్తున్నారు. సాంకేతిక కారణాల రీత్యా ఏ మిల్లుకు ధాన్యం తరలించాలో అర్థం కాక రైతులు ఆందోళన చెందుతున్నారు. ట్రక్ షీట్లు జారీ కాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులు తమకు సమీపంలోని రైస్ మిల్లులు ధాన్యం తరలించుకోవచ్చునని చెబుతున్నా ట్రక్ షీట్లు ఉండాలని, అధికారులకు చెబుతున్నారని రైతులు అంటున్నారు. తేమశాతంలో వెసులుబాటు కల్పించి ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి



ధర్నా చేస్తున్న రైతులు, కౌలు రైతులు

దెందులూరు : సాంకేతిక సమస్య వల్ల మిల్లులు వద్దకు తీసుకువచ్చిన ధాన్యం అన్‌లోడ్ చేయకపోవడం వల్ల అకాల వర్షాలు కురవడంతో రైతులు, కౌలు రైతులు ఇబ్బందులుపడుతున్నారని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ అన్నారు. ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో దెందులూరు మండలం పోతునూరులో శుక్రవారం రైతులు, కౌలు రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కే.శ్రీనివాస్ మాట్లాడుతూ జీపీఎస్ ఆన్‌లైన్ సమస్యలు వెంటనే పరిష్కరించి మిల్లుల వద్దకు ట్రాక్టర్ల మీద రైతులు,కౌలు రైతులు తెచ్చిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని, ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దన్నారు. ఆన్‌లైన్ సమస్యతో అన్ని మిల్లులు వద్ద ధాన్యం ట్రాక్టర్లు అన్‌లోడ్ కాకుండా నిలిచిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏప్రిల్ 1 నుండి కొనుగోలు కేంద్రాలు తెరుస్తున్నామని అధికారులు ప్రకటించినా 10 రోజులు కావస్తున్న ఇంతవరకు పూర్తిస్థాయిలో కొనుగోలు కేంద్రాలు పనిచేయకపోవడంతో అన్నదాతలకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. మరోవైపు అకాల వర్షాల వలన కల్లాల్లో ఉన్న ధాన్యం తడిచిపోయి రైతులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో సాంకేతిక సమస్యలు పరిష్కరించాలని కోరారు. తేమ శాతం నిబంధనలు సడలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల అధ్యక్షులు గండి రాజా, మండల కార్యదర్శి సున్నా వెంకట్రావు, చల్లా బాలస్వామి, బుర్ల సత్యనారాయణ,జి.దుర్గారావు పలువురు రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.